సాక్షి రంగారెడ్డి

గురువారం । 22 । జూన్ । 2023



రోడ్డుపై మురుగు..

కందుకూరులోని యాదగిరిరెడ్డి నగర్ కాలనీ ఏర్పడి 25 ఏళ్లు కావస్తున్నా కనీస వసతులు కరువయ్యాయి. 4లో▸



అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి సబితారెడ్డి తెలిపారు. 4లో▸



ఆలయాల అభివృద్ధికి కృషి

పురాతన ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. 4లో▸

న్యూస్‌రీల్

క్రీడలతో ఆరోగ్యం



ఒలింపిక్ రన్‌లో పాల్గొన్న శాట్స్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్

హుందాకాంప్లెక్స్: ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించాలంటే చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులుగౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగా డేకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గుడి, బడిని ఎలా గౌరవిస్తామో క్రీడా మైదానాలకు కూడా అలాగే చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది గ్రౌండ్లు, స్టేడియంలు నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. అనంతరం సీఎం కప్ విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, జగదీశ్వర్ యాదవ్, రవికుమార్, ఎస్‌డీఓ వెంకటేశ్వర్‌రావు, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విద్యావ్యవస్థ కుంటుపడింది



డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

సాక్షి, రంగారెడ్డి జిల్లా: రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుంటు పడుతోందని డీసీసీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆరోపించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన ఊరు– మన బడి పేరుతో ఆర్భాటాలు తప్ప రాష్ట్రంలోని యాభై శాతం స్కూళ్లలో ఎలాంటి సౌకర్యాలు లేవని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని చెబుతున్నా 20 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ట్రిపుల్ ఐటీ బాసర వంటి విద్యాలయాల్లో స్టూడెంట్ల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రశ్నపత్రాల లీకేజీలతో విద్యా వ్యవస్థ గాడితప్పినా చక్కదిద్దలేని ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రి కాంగ్రెస్ హయాంలో విద్యావ్యవస్థకు ఏమీ చేయలేదనడం విడ్డూరమని తెలిపారు.

సాధన కుటీర్‌లో యోగా డే



మాట్లాడుతున్న హంపి పీఠాధిపతి శ్రీవిద్యారణ్య భారతి స్వామిజీ

ఇబ్రహీంపట్నం: శరీరానికి, మనస్సుకు పూర్తి విశ్రాంతిని కలిగించేదే యోగా అని హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామిజీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జ్ఞానసరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాధన కుటీర్‌లో యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ.. సనాతన భారతీయ ధర్మం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప వరం యోగా అన్నారు. మానవుని అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తిల కలయికనే యోగా అని.. వేల సంవత్సరాల నుంచి భారతీయుల్లో ఇది ఒక అంతర్భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌ఎఫ్ వ్యవస్థాపకుడు సదావెంకట్‌రెడ్డి, జీఎస్‌ఎఫ్ సాధ్రి మహిళా విభాగం ఇన్‌చార్జి ప్రమోద, సేవా భారతి తెలంగాణ ప్రాంత సహకార్యదర్శి జయప్రదదేవి పాల్గొన్నారు.

యువకుడిపై కత్తితో దాడి

రౌడీషీటర్ అరెస్ట్



పీఎస్‌లో రౌడీషీటర్ ముబారక్ సిగార్

పహాడీషరీఫ్: యువకుడిపై కత్తితో దాడి చేసిన రౌడీషీటర్‌ను బాలాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్‌ఐ యూసుఫ్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట అబూబాకర్ కాలనీకి చెందిన ముబారక్ సిగార్(33) రౌడీషీటర్. ఇతని మేనల్లుడు (16), ఇదే బస్తీకి చెందిన మహ్మద్ నూర్(19)లు స్నేహితులు. రెండు రోజుల నుంచి రౌడీషీటర్ మేనల్లుడు కనిపించకుండా పోయాడు. ఈ విషయమై బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో మేనల్లుడి విషయమై నూర్‌ను నిలదీసి.. చేయిచేసుకున్నాడు. రౌడీషీటరైన సిగార్ తనను ఏమైనా చేస్తాడేమో అనే భయంతో నూర్ వెతికివెతికి పహాడీషరీఫ్‌లో ఉన్న అతని మేనల్లుడిని తీసుకొచ్చి అప్పగించాడు. అతని సమాచారం తెలిసి కూడా ముందే ఎందుకు చెప్పలేదన్న కోపంతో సిగార్ కత్తితో నూర్ కడుపులో పొడిచేందుకు యత్నించాడు. తప్పించుకొని పారిపోయే క్రమంలో భుజంపై పొడిచాడు. తన సమాచారం తన మామకు ఎందుకు చెప్పావంటూ మైనర్ సైతం నూర్‌పై దాడికి దిగాడు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సిగార్‌ను అరెస్ట్ చేశారు.



కడ్తాల్: విద్యార్థుల యోగా ప్రదర్శన

ఆరోగ్య యోగం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. యోగసాధకులు, విద్యార్థులు వివిధ ఆసనాలతో అబ్బురపరిచారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన అతిథులు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ నిత్యం యోగా చేయాలన్నారు. దీనిద్వారా ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. భారతీయ కళల్లో యోగాకు ఎంతో ప్రాధాన్యం ఉందని స్పష్టంచేశారు. యోగా చేయడంతో అనేక వ్యాధులు దూరమవుతాయన్నారు. నిత్యం కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు.



ఆమనగల్లు: యోగాసనాలు వేస్తున్న బీజేపీ నేత ఆచారి

కబ్జాకోరులు!

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తొర్రూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 91లో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో కొత్త వెంచర్ నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా అధికార పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్ల భర్తలు, ఓ రియల్టర్ కలిసి ఎర్రకుంట అలుగు నుంచి ఆ కిందే ఉన్న పోతుగుంటకు నీరు చేరే వరదకాల్వను ధ్వంసం చేశారు.

మన్నెగూడ ఎర్రకుంట శిఖం భూమి సర్వే నంబర్ 45)లో రియల్టర్లు మట్టిని నింపి కుంట ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో ఇరిగేషన్ అధికారులు నాలుగు రోజుల క్రితం క్షేత్రస్థాయిలో పర్యటించి, పనులు నిలిపివేయించారు. శిఖం భూమిలో మట్టి నింపుతున్న రియల్టర్లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆదిబట్లలోని ఓఆర్ఆర్ వెంట ఉన్న కుంట.. నిత్యం నీటితో కళకళలాడుతోంది. రహదారుల పక్కన నాటిన మొక్కలు, చెట్లకు ఈ కుంటలోని నీరే ప్రధాన ఆధారం. ఇటీవల ఓ రియల్ ఎస్టేట్ సంస్థ కుంటను ఆనుకుని ఉన్న వివాదాస్పద భూములను కొనుగోలు చేసింది. ఆ తర్వాత కుంట ఆనవాళ్లు లేకుండా చేస్తున్నా.. పట్టించుకునే వారే లేరు.

కల్వర్టులు, కాల్వలు ధ్వంసం

- శిఖం, చెరువు భూముల్లో వెంచర్లు
- మట్టి, రాళ్లతో ఆనవాళ్లు కోల్పోతున్న ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు
- హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, 'పట్నం'లో అక్రమార్కుల బరితెగింపు
- చేష్టలుడిగిన ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: జిల్లాలో కబ్జా కోరలు చాచింది. రియల్టర్ల ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోతోంది. వాగులు, వంకలు, చెరువులు, కుంటలు ఇలా దేన్నీ వదలడం లేదు. లోతట్టు, వరద ముంపు ప్రాంతాల్లో రాత్రికి రాత్రే రాళ్లు, మట్టి నింపి నీటి ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. హద్దురాళ్లు నాటి గజానికో ధర నిర్ణయించి విక్రయిస్తున్నారు. తీరా వర్షాకాలంలో ప్లాట్లు నీట మునగడంతో కొనుగోలుదారులు లబోదిబోమంటున్నారు. తామను మోసం చేశారంటూ ఆందోళనకు దిగుతున్నారు. వెంచర్ల నిర్మాణ సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్‌ఓసీలు జారీ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హెచ్‌ఎండీఏ, డీటీసీపీ నుంచి గుడ్డిగా ఎల్పీ నంబర్లు జారీ చేస్తున్నారు.



తొర్రూరులో వరద కాల్వపై వెలిసిన వెంచర్

నీళ్లు తగ్గడంతో..

జిల్లాలో 2,132 చెరువులు, కుంటలు.. 10,946 ఎంఎఫ్‌టీ సామర్థ్యం కలిగి ఉన్నాయి. వీటి పరిధిలో 70,067 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రభుత్వం వీటిలో ఏటా 1.20 కోట్ల చేపపిల్లలు వదులుతుండగా 400 టన్నులకుపైగా దిగుబడి వస్తోంది. వేలాది మంది మత్స్యకారులు ఈ చెరువులనే నమ్ముకుని జీవిస్తున్నారు. వేసవి నేపథ్యంలో ఇటీవల వీటిలో నీటి సామర్థ్యం తగ్గుముఖం పట్టింది. బఫర్‌జోన్లు, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నీరు ఇంకిపోయింది. ఇదే అదనుగా భావిస్తున్న అక్రమార్కులు రాత్రికి రాత్రే రాళ్లు, మట్టితో నింపేస్తున్నారు.చెరువు, కుంటల ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు.చెరువులు, కుంటలు. వరద కాల్వలు మాయమై..వెంచర్లు వెలుస్తున్నాయి.

- తుర్కయాంజాల్ మాసబ్ చెరువు 499 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇందులో 320 ఎకరాల శిఖం భూమి ఉంది. సర్వే నంబర్ 205లోని సుమారు రూ.300 కోట్ల విలువ చేసే భూములపై రియల్టర్ల కన్ను పడింది. 12 ఎకరాలకు 2016లోనే ఎన్‌ఓసీ జారీ చేశారు. ప్రస్తుతం శిఖం భూముల్లో ఐదు నుంచి ఎనిమిది అడుగుల మేర నీరుంది. కొంతకాలంగా రియల్టర్లు రైతుల పేరు చెప్పి చెరువు మధ్యలో రాళ్లు, మట్టి నింపుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.
- పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 185లో 95.02 ఎకరాల మేర విస్తరించి ఉన్న కుంట్లూరు పెద్ద చెరువు కబ్జాకు గురవుతోంది. ఇప్పటికే 43.08 ఎకరాలు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లింది. ప్రస్తుతం 51.21 ఎకరాలే మిగిలింది. కొంత మంది రియల్టర్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో పెద్దపెద్ద బండరాళ్లు, మట్టి నింపి చెరువు ఆనవాళ్లు లేకుండా చేశారు. ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయగా.. రియల్టర్లపై కేసులు నమోదు చేశారే కానీ.. ఆక్రమణలను ఆపలేకపోయారు.
- కందుకూరు మండలం గూడురు సర్వే నంబర్ 5లోని పూచర్లకుంటలో ఓ స్థిరాస్తి సంస్థ ఫాంలాండ్ పేరుతో వెంచర్ వేస్తోంది. ఇందులో నీటి నిల్వ ప్రదేశంతో పాటు అలుగు, తూములను ధ్వంసం చేసినా అడిగే వారే లేకుండాపోయారు.
- పెద్దఅంబర్‌పేట రెవెన్యూ పరిధిలోని 80 ఎకరాల్లో ఈదులకుంట చెరువు ఉంది. మునగనూరు మల్లన్నగుట్టకత్వ, అంబర్‌పేట మధ్యలోని ఎఫ్‌టీఎల్ భూమిలో స్థానికంగా ఉన్న ఓ ప్రజాప్రతినిధి మట్టిని నింపడం వివాదాస్పదంగా మారింది.
- మణికొండ మున్సిపాలిటీ ఇబ్రహీంబాగ్ చెరువు (నెక్నంపూర్ సర్వే నంబర్ 40లో) 108 ఎకరాల్లో విస్తరించి ఉంది. దీన్ని ఆనుకుని ఉన్న 53, 54 సర్వేనంబర్లలోని బఫర్ జోన్‌లో ఇప్పటికే భారీ నిర్మాణాలు వెలిశాయి. కడుతున్న సమయంలో కళ్లప్పగించి చూసిన అధికారులు నిర్మాణాలు పూర్తయిన తర్వాత కొన్నింటిని కూల్చివేశారు.
- మంచాల మండలం ఆగపల్లి సమీపంలో ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వెంచర్ చేసింది. ఇందులో కల్వర్ట్ కింది భాగంలోని వరద కాల్వను పూర్తిగా ధ్వంసం చేసి ప్లాట్లు చేశారు.

తొలకరింత



ఆమనగల్లులో కురిసిన వర్షానికి రోడ్డుపై నిలిచిన నీరు

- జిల్లాలోని పలు చోట్ల మోస్తరు వర్షం
- తగ్గిన పగటి ఉష్ణోగ్రతలు
- వానాకాలం పంటల సాగుకు సిద్ధమవుతున్న రైతులు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఆశగా ఎదురు చూస్తున్న నైరుతి రుతుపవనాలు బుధవారం జిల్లాను తాకాయి. మధ్యాహ్నం వరకు ఎండలు భగ్గున మండినప్పటికీ.. ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పట్టాయి. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకుంది. జిల్లా వ్యాప్తంగా చిరు జల్లులు కురిశాయి. తొలకరి పలకరించడంతో పుడమి పులకరించింది. నిన్న మొన్నటి వరకు 40 డిగ్రీలకుపైగా నమోదైన పగటి ఉష్ణోగ్రతలు.. 35 డిగ్రీలకు పడిపోయాయి. ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరైన జిల్లా వాసులు సాయంత్రం కురిసిన వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇదే సమయంలో రైతులు పంట సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే దుక్కులను సిద్ధం చేసుకుని, విత్తనాలు వేసేందుకు రెడీగా ఉన్నారు. జిల్లాలోని శంకర్‌పల్లి, చేవెళ్ల, మొయినాబాద్, నార్సింగ్, గండిపేట్, శంషాబాద్‌లో మోస్తరు వర్షం కురవగా.. కడ్తాల్, ఆమనగల్లు, మహేశ్వరం, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల తదితర మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.

నేడు కొండకల్‌కు సీఎం



కొండకల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

- మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ

శంకర్‌పల్లి: మేధా రైల్వే కోచ్ ఫ్యాకరీని ప్రారంభించేందుకు సీఎం కేసీఆర్ గురువారం కొండకల్ గ్రామానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు, ముఖ్యనేతలు ఏర్పాట్లల్లో నిమగ్నమయ్యారు. ఉదయం 9.45గంటలకు కేసీఆర్ ఫ్యాక్టరీ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఎంపీ రంజిత్‌రెడ్డి కలెక్టర్ హరీష్, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ హర్షవర్ధన్, నార్సింగి ఏసీపీ రమణగౌడ్, చేవెళ్ల ఆర్డీవో వేణుమాధవ్, శంకర్‌పల్లి తహసీల్దార్ నయిముద్దీన్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జాతీయ హోదా ఇవ్వాలి

పాలమూరు– రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండకల్ గ్రామంలో మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం ప్రారంభించనున్న నేపథ్యంలో బుధవారం ఆయన ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణకు మొండిచేయి చూపిన మోదీ సర్కార్ ఎన్నికల నేపథ్యంలో గుజరాత్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని స్థాపించిందన్నారు. ఎక్కడ ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి హామీలను ప్రకటిస్తున్న బీజేపీ నేతలు రాజకీయ లబ్ధి పొందుతున్నారని మండిపడ్డారు. మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీతో తెలంగాణ నుంచి ప్రపంచ దేశాలకు రైలు బోగీలను ఎగుమతి చేయనుండటం సంతోషం కలిగిస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. న్యాయబద్ధంగా తెలంగాణకు ఇవ్వాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయాన్ని పలుమార్లు పార్లమెంట్‌లో ప్రస్తావించినా స్పందన రాలేదని వివరించారు. కేంద్రం సహకరించకపోయినా.. మేధా రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రభుత్వం వంద ఎకరాల భూమి కేటాయించిందని తెలిపారు. దీంతో ఇక్కడ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బీజం పడుతోందని స్పష్టం చేశారు. ఎంపీ వెంట శంకర్‌పల్లి ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్‌రెడ్డి, కొండకల్ ఎంపీటీసీ బద్దం సురేందర్‌రెడ్డి, శేరిగూడ సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఇంద్రాసేనారెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్‌గౌడ్, నాయకులు వాసుదేవ్ ఖన్నా, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు కేసీఆర్

- ఇచ్చిన హామీ ప్రకారం 111 జీవోను ఎత్తివేయించారు
- రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు
- మంత్రి సబితారెడ్డి
- 'మన బడి' పనుల ప్రారంభం



అజీజ్‌నగర్‌లో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

మొయినాబాద్ రూరల్: ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 111 జీవోను ఎత్తివేసిన సీఎం కేసీఆర్ విశ్వసనీయతను చాటుకున్నారని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ ప్రాథమికి పాఠశాలలో మన ఊరు– మన బడి పథకం కింద పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి స్కూల్ ఆవరణలో పండ్ల మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలోని 84 గ్రామాలకు గుదిబండలా ఉన్న జీవోను తొలగించడంతో రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల కోసం రూ.90 లక్షలు వెచ్చించి ఉచితంగా నోటు పుస్తకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఉదయం వేళ విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, కల్పిస్తున్న వసతుల కారణంగా సర్కారు బడుల్లో అడ్మిషన్లు భారీగా పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకుని, జీవితంలో పైకి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు పోచయ్య, చెన్నయ్య, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల, బీఆర్‌ఎస్ నేత కొంపల్లి అనంతరెడ్డి, ఎంపీపీ నక్షత్రం, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, వైస్ ఎంపీపీ మమత, ఎంఈఓ వెంకటయ్య, అజీజ్‌నగర్ సర్పంచ్ సంధ్యాశ్రీశైలం, ఉప సర్పంచ్ అల్లం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సుజాత తదితరులు పాల్గొన్నారు.



ప్రయోగశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి

బుల్లెట్ ప్రూఫ్ వాహనానికి పూజలు

మొయినాబాద్: చిలుకూరు బాలాజీని మంత్రి సబితారెడ్డి దర్శించుకున్నారు. ప్రభుత్వం కేటాయించిన నూతన బుల్లెట్ ప్రూఫ్ వాహనానికి స్వామివారి సన్నిధిలో పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని సుందరేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మేనేజింగ్ కమిటీ కన్వీనర్ గోపాల కృష్ణస్వామి, అర్చకుడు రంగరాజన్, మంత్రికి స్వామి వారి ప్రసాదం ఇచ్చి, ఆశీర్వచనాలు అందజేశారు. మంత్రి వెంట బీఆర్‌ఎస్ నాయకులు అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రయోగశాల నిర్మాణానికి శంకుస్థాపన

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని శంకర్‌పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ.కోటి నిధులతో చేపట్టిన ప్రయోగశాల భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీపీ నక్షత్రం, జెడ్పీటీసీ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ మమత, సర్పంచ్ స్వరూప, గురుకులాల రీజనల్ కోఆర్డినేటర్ శారద, తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీఓ సంధ్య, ఏఓ రాగమ్మ పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధిపై కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య

మంత్రి సబితారెడ్డి

శంకర్‌పల్లి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి సబితారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని జనవాడ - మిర్జాగూడ బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హెచ్ఎండీఏ నిధులు రూ. 5. 27కోట్లతో ఈ రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాల రూపురేఖలు మారాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ గోవిందమ్మ, ఏఎంసీ చైర్మన్ పాపారావు, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు రవీందర్‌గౌడ్, లలిత, శ్రీనివాస్, రాయదుర్గం పీఏసీఎస్ చైర్మన్ అరవింద్‌రెడ్డి, శంకర్‌పల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేష్, పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

మొయినాబాద్ రూరల్: మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పజెప్పడం సరైంది కాదని గతంలో పని చేసిన తమకే ఆ బాధ్యతలు అప్పగించాలని మంత్రి సబితారెడ్డిని మధ్యాహ్న భోజన కార్మిక అధ్యక్షులు ప్రవీణ్ కోరారు. బుధవారం అజీజ్‌నగర్‌కు మంత్రి రావడంతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలా సంవత్సరాల నుంచి ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తామే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నట్లు చెప్పారు. వేతనాలు సమయానికి రాకపోయినా తాము విధుల్లో అలసత్వం చూపలేదని పేర్కొన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని తమకే మధ్యాహ్న భోజన పథకం అమలు చేసే అవకాశం ఇవ్వాలని వారు కోరారు. మంత్రి సబితారెడ్డి సానుకూలంగా స్పందించి విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.ప్రవీణ్, రైమాబేగం, యాదమ్మ, విజయలక్ష్మి, ఉమాభారతి, లక్ష్మి, యాదమ్మ తదితరులు ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

మొయినాబాద్ రూరల్: క్లస్టర్స్ రిసోర్స్ పర్సన్‌ల(సీఆర్‌పీఎస్) క్రమబద్ధీకరణ, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని మండలంలో పని చేస్తున్న ఉద్యోగులు మంత్రి సబితారెడ్డిని కోరారు. బుధవారం అజీజ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రికి సీఆర్‌పీఎస్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఈడ్, టెట్ అర్హతలతో రిసోర్స్ మెరిట్ ఆర్‌వోఆర్, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశారని అన్నారు. 12 సంవత్సరాలుగా ఎస్ఎస్ఏ విద్యా శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామ వివరించారు. ప్రతి సీఆర్‌పీల పరిధిలో 15-18 పాఠశాలలు ఉంటాయన్నారు. ప్రతి రోజూ ఒక పాఠశాలను సందర్శించాల్సి ఉంటుందన్నారు. విద్యారంగంలో సీఆర్‌పీల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా క్లస్టర ఎం గోపాల్, మల్లేష్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు.. జనం బేజారు

ఇదేదో మారుమూల ప్రాంతం కాదు.. కొత్తగా ఏర్పడిన కాలనీ అనుకుంటే పొరపాటే.. కానీ అభివృద్ధి జాడ మచ్చుకైనా కనిపించదు.. మండల కేంద్రంలోని యాదగిరిరెడ్డి నగర్ కాలనీ ఏర్పడి 25 ఏళ్లు గడచినా ఇప్పటికీ మట్టి రోడ్లే దిక్కయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు వీధుల్లో ప్రవహిస్తోంది. మీ ఇంట్లోని మురుగు మా ఇంటి ముందుకొస్తోందని తరచూ గొడవలు జరుగుతున్నాయి. అయినా పాలకులు, అధికారుల్లో కదలిక లేదు..

- 25 ఏళ్లుగా ఇదే పరిస్థితి
- మురుగు కారణంగా తరచూ గొడవలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



యాదగిరిరెడ్డి నసర్ కాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగు

కందుకూరు: మండల కేంద్రంలోని యాదగిరిరెడ్డి నగర్ కాలనీ ఏర్పడి 25 ఏళ్లు కావస్తోంది. ఇక్కడ ఉన్నది నిరుపేద కుటుంబాలే.. చిన్న చిన్న పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అక్కడి వారికి మురుగు సమస్య తలనొప్పిగా మారింది. ఈ కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. ఇంకుడు గుంతలు సైతం నిండిపోయాయి. దీంతో మురుగు దిగువ ప్రాంతానికి వస్తుండడంతో ఆ ప్రాంత ప్రజలు ఎగువ ప్రాంతం వారిపై గొడవలకు దిగుతున్నారు. అంతేకాకుండా పందుల సంచారం పెరిగింది. ఈగలు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇళ్ల నుంచి చెత్త కూడా సేకరించడం లేదని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. ఎక్కడ పడితే అక్కడే చెత్త వేస్తుండడంతో పారిశుద్ధ్యం లోపించిందని తెలిపారు. కాలనీలో మట్టి రోడ్డు ఉండడంతో ఎక్కడ పడితే అక్కడ గుంతలు ఏర్పడి వాటిలో మురుగు నీరు నిలుస్తోంది. వాహనాలు వెళ్లే సమయంలో మురుగు పాదచారులపై పడుతోంది. నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు తెలిపారు.

డ్రైనేజీ వ్యవస్థ లేదు



మా కాలనీలో మురుగు కాలువలు లేవు. ఇళ్ల వద్ద నిర్మించుకున్న ఇంకుడు గుంతలు కూడా నిండిపోయాయి. దీంతో మురుగు వీధిలోకి చేరుతోంది. ఈగలు, దోమల వృద్ధి చెందుతున్నాయి. మురుగు కారణంగా పందుల సంచారం పెరిగింది. ఇళ్ల నుంచి చెత్త సేకరించడం లేదు. ఇప్పటికైనా పాలకులు కాలనీ అభివృద్ధిపై దృష్టి సారించాలి.

– మహేందర్, యాదగిరిరెడ్డి నగర్ కాలనీ, కందుకూరు

సమస్య పరిష్కారానికి చర్యలు



యాదగిరిరెడ్డి నగర్ కాలనీలో మురుగు సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నాం. కాలనీ చుట్టూ ప్లాట్లు, పొలాలు ఉండడం వల్ల మురుగు ముందుకు వెళ్లే మార్గం లేకుండా పోయింది. ఈ కారణంగానే భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేకపోయాం. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో సమస్యను పరిష్కరిస్తాం.

– శమంతకమణి, సర్పంచ్, కందుకూరు

పేద విద్యార్థులకు చేయూత

మణికొండ: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని వీఫర్ యూ స్వచ్ఛంద సంస్థ సభ్యుడు డాక్టర్ జీవీఎస్‌రావు అన్నారు. బుధవారం ఆయన మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 400మంది విద్యార్థులకు షూస్, జామెంట్రీ బాక్సులు అందజేశారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో అనితారెడ్డి తదితరులు


జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

మహేశ్వరం: పురాతన ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పురాతన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునిత నాయక్, పీఏసీఎస్ చైర్మన్ పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీడీఓ నర్సింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్ పాల్గొన్నారు.

భార్య ఇంటికి రాలేదని భర్త ఆత్మహత్య

షాద్‌నగర్ రూరల్: పుట్టింటికి వెళ్లిన భార్య రాలేదనే మనస్తాపంతో భర్త ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండలంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఏఎస్ఐ కృష్ణయ్య కథనం ప్రకారం .. కమ్మదనం గ్రామానికి చెందిన మహేందర్(25) రెండేళ్ల క్రితం చిన్నచిల్కమర్రి గ్రామానికి చెందిన అశ్వినిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. సంసార విషయంలో మహేందర్, అశ్వినిల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో పుట్టింటికి వెళ్లిన అశ్వినిని తీసుకురావడానికి ఈ నెల 20న మహేందర్ చిన్నచిల్కమర్రి గ్రామానికి వెళ్లాడు. తనతో అశ్విని రాకపోవడంతో మనస్తాపానికి గురైన మహేందర్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలను సేకరించారు. మృతుడి తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

సంపులో పడి వృద్ధురాలి మృతి



మానెమ్మ మృతదేహం

చేవెళ్ల: ప్రమాదవశాత్తు ఇంట్లోని సంపులో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చనువెళ్లి గ్రామానికి చెందిన మానెమ్మ(75) ఇంటివద్ద ఉంటుంది. కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లారు. స్నానం చేసేందుకు సంపులోని నీటిని తోడే క్రమంలో ప్రమాదవశాత్తు అందులో పడిపోయింది. పొలం నుంచి ఇంటికి వచ్చిన కోడలు అత్త కనిపించకపోవడంతో పలు చోట్ల వెతికింది. సంపు తెరిచి ఉండడంతో అందులో చూసింది. విగతజీవిగా మానెమ్మ కనిపించింది. చుట్టుపక్కల వారి సాయంతో మృతదేహాన్ని బయటికి తీసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

శంషాబాద్ రూరల్: ఇంటి నుంచి కిరాణ దుకాణానికి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాలు.. చిన్న గోల్కొండకు చెందిన గౌతమి(22) ఇంటర్ చదువుకుని ప్రస్తుతం ఇంటి వద్ద ఉంటోంది. ఈనెల 19న కిరాణ దుకాణానికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మైనింగ్ పేరుతో ముంచేశారు

నగర వాసులకు టోకరా వేసిన వైజాగ్ వ్యాపారి

- ఇద్దరి నుంచి దాదాపు రూ.90 లక్షలు స్వాహా

హిమాయత్‌నగర్: ఒరిస్సా సరిహద్దుల్లో ఉన్న మైనింగ్ వ్యాపారంలో లాభాలు ఇస్తామంటూ నగర వాసులను మోసం చేశారు వైజాగ్‌కు చెందిన మైనింగ్ వ్యాపారి. మైనింగ్‌లో పెట్టుబడి పెట్టిన తొలిసారి కాస్తంత లాభాలు ఇచ్చి ఆపై ముఖం చాటేశారు. రెండేళ్ల వ్యవధిలో పలుమార్లు మైనింగ్‌పై వచ్చే లాభాలు ఇవ్వాలంటూ కోరినా పట్టించుకోకపోవడంతో బాధితులు సెంట్రల్ క్రైం స్టేషన్(సీసీఎస్) పోలీసుల్ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మోసానికి పాల్పడ్డ వ్యక్తి, అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నగరంలోని పహాడీషరీఫ్‌కు చెందిన ఖలీలుల్లాకు అతని బంధువు రహీముద్దీన్ ద్వారా విశాఖపట్టణంకు చెందిన షేక్ ఫిరోజ్ పరిచయమైయ్యాడు. షేక్ ఫిరోజ్ కొంతకాలంగా విజయవాడ కేంద్రంగా ఉన్న ×శ్రీ మినరల్స్ అండ్ ఎర్త్ మూవర్స్¤ కంపెనీ పేరుపై మైనింగ్ వ్యాపారం చేస్తున్నట్లు బాధితుడి బంధువు రహీముద్దీన్...ఖలీలుల్లాకు తెలిపాడు. దీంతో తొలిసారిగా ఖలీలుల్లా రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టాడు. ఆ తర్వాత దాదాపు రూ.15 లక్షలు రెండోసారి ఇచ్చాడు. ఖలీలుల్లాకు ఒకసారి 15 శాతం చొప్పున లాభాలు ఇవ్వడంతో షేక్ ఫిరోజ్‌పై నమ్మకం కలిగింది. ఈ నేపథ్యంలో ఖలీలుల్లా అతని సోదరుడు రహీముల్లా అలీబేగ్‌తో రూ.72 లక్షలు పెట్టుబడి పెట్టించారు. ఇలా ఇద్దరికీ వేర్వేరు సందర్భాల్లో కేవలం ఒక్కసారి మాత్రమే ముందుగా మాట్లాడుకున్న ప్రకారంగా 15 శాతం లాభాలను ఫిరోజ్ ఇచ్చాడు. ఆ తర్వాత లాభాలు ఇవ్వడం మానేయడంతో 2022 అక్టోబర్ నెల నుంచి ఫిరోజ్‌ను నిలదీయడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిరోజ్ ఫోన్‌లు లిఫ్ట్ చేయకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. బాధితుడు మైనింగ్ వ్యాపారంతో తనని షేక్ ఫిరోజ్, కుటుంబ సభ్యులు మోసం చేశారంటూ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో షేక్ ఫిరోజ్‌తో పాటు అతని భార్య మహ్మద్ హమీద, కుమార్తె సుమాయ సుల్తాన, కుమారుడు జహీన్‌లపై 406, 420 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

- హోం మంత్రి మహమూద్ అలీ
- ఉప్పల్‌లో మల్కాజిగిరి మహిళా పోలీస్‌స్టేషన్ ప్రారంభం



మహిళా పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి

ఉప్పల్: మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన మల్కాజిగిరి డివిజన్ మహిళా పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన జిల్లా మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. నేరం చేయాలంటే నేరస్తుల్లో వణుకు పుట్టేలా పోలీస్ వ్యవస్థ పటిష్టపడిందన్నారు. ఎలాంటి కేసులైనా 24 గంటల్లో ఛేదిస్తున్నారంటే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందో అర్థమవుతుందన్నారు. కేసీఆర్ కలలు కన్న బంగారు తెలంగాణ త్వరలోనే నిజం అవ్వబోతున్నట్లు తెలిపారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి మహిళా పోలీస్‌స్టేషన్ ఉప్పల్‌కు రావడం అభినందనీయమన్నారు. రాచకొండ పరిధిలో కేవలం తొమ్మిది నెలల్లో తొమ్మిది పోలీస్‌స్టేషన్లు వచ్చాయన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతి, డీసీపీలు జానకి, మురళీధర్, నర్మద, శ్రీబాల, కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, ఏసీపీ నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసు నిందితుల రిమాండ్

మర్పల్లి: దామస్తాపూర్ సర్పంచ్ జైపాల్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తులను బుధవారం మర్పల్లి పోలీసులు కోర్టుకు రిమాండ్ చేశారు. ఎస్ఐ అరుణ్‌కుమార్ గౌడ్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దామస్తాపూర్‌కు చెందిన విఠల్‌రావుతో పాటు వారి కుటుంబసభ్యులు పాత కక్షలను మనుస్సులో పెట్టుకొని సర్పంచ్ జైపాల్‌రెడ్డికి ఈ నెల 18న దాడి చేసి పారిపోయారు. దీంతో సర్పంచ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచారు.

జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం

సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి



జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నందిగామ: తెలంగాణ రాష్ట్ర సాధనకు, తెలంగాణ అభివృద్ధికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం నందిగామలో జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతగానో అణచివేతకు గురైందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రాములు, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇళ్లల్లో చోరీ

చేవెళ్ల: తాళం వేసిన రెండిళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మీర్జాగూడ గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మీర్జాగూడకు చెందిన విజయలక్ష్మి, శంకరయ్య ఇళ్లకు తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లారు. గమనించిన దొంగలు రెండు ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఏడు తులాల బంగారు నగలు, లక్ష రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

అబ్దుల్లాపూర్‌మెట్: వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సూలనగర్‌కు చెందిన నరేష్(30) అబ్దుల్లాపూర్‌మెట్‌లో నివాసం ఉంటున్నాడు. రామోజీ ఫిల్మ్ సిటీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఫిల్మ్ సిటీ మెయిన్ గేటుకు ఎదురుగా ఉన్న చెట్టుకు ఉరేసుకొని మృతిచెందాడు. బుధవారం స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహం కుళ్లిపోయి ఉండడంతో 4 నుంచి 5రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రహరీ కూల్చివేత



ప్రహరీని కూల్చివేస్తున్న అధికారులు

షాద్‌నగర్: వెంచర్ చుట్టూ అక్రమంగా నిర్మించిన ప్రహరీని బుధవారం షాద్‌నగర్ మున్సిపల్ అధికారులు తొలగించారు. పట్టణ శివారులో 2014లో సాయి బాలాజీ టౌన్‌షిప్ పేరుతో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో డీటీసీపీ అనుమతితో లేఅవుట్ వేశారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ చుట్టూ ప్రహరీ నిర్మించారు. దీంతో వెంచర్ వెనుక భాగంలో ఉన్న ప్లాట్ల వారికి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో బాలాజీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారు హైకోర్టును ఆశ్రయించినట్లు, కోర్టు ఆదేశాల మేరకు ప్రహరీని తొలగిస్తున్నట్లు మున్సిపల్ టీపీఓ శ్రీనివాస్ తెలిపారు. అయితే ప్రహరీని తొలగించే సమయంలో పలువురు కాలనీ వాసులు మున్సిపల్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు.

మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి: అహల్య

శంషాబాద్: ప్రపంచలోనే మానవ అక్రమ రవాణా అతిపెద్ద నేరంగా ఉందని ఏపీఎం అహల్య అన్నారు. ప్రజ్వల సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ, డీఆర్‌డీఏ, వీఓఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మానవ అక్రమ రవాణాపై అప్రమత్తత అవసరమన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలను ఆధారం చేసుకున్న వ్యవస్థీకృతంగా ఇలాంటి నేరాలు జరుగుతున్నాయన్నారు. మనచుట్టూ ఉన్న సమాజంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండడంతో పాటు బాధితులుగా మారే అవకాశాలున్న వారిని కూడా అప్రమత్తం చేసి చైతన్యపరచాలన్నారు. ప్రజ్వల సంస్థ సీనియర్ కో-ఆర్డినేటర్ సురేష్‌కుమార్, వినోద్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

- సం॥ కి 20 వేలు ఆదాయం 10 సం॥లు. ఎకరం 15 లక్షలు. కోరుకొండ మేదంమెట్ల హైవేకి కనిగిరి దగ్గరలో, న్యూ వెంచర్ పాదిలిలో ఎకరం 17లక్షలు. 800 ఎర్ర చందనం చెట్లతో కోట్ల ఆదాయం. 8801803689 [G-6967]

BUILDING MATERIAL

- మీ భూమి/ప్లాట్ లోని లోతట్టు ప్రాంతమును మట్టితో చదును చేయదలుచుకున్నారా? అయితే మమ్ములను సంప్రదించగలరు. ఫోన్ : 7660011002. [H-797698]

FLAT FOR SALE

- HMDA Approved Gated Community Apartments Flats @ Shamirpet, 2BHK Flats @ 24.99 Lakhs Only (Including All) Offer Upto 30th June. Ph:9951549549. [H-788707]

HOUSE FOR SALE

- For Sale @ Alwal ICE Factory Road 133 Sq. Yards, 2000 Sft. West Face. 3BHK Duplex House As Per Vastu. Ph: 8142777909 [HA-11255]

PLOT FOR SALE

- 1210 గజాలు కేవలం 6.5లక్షలు, నూతన వినుకొండ ప్రతి నెల 5000/- రూపాయలు ఆదాయం 3 సంవత్సరాలు బైబ్యాక్ చేసి రొండింతలు వెలతో. సంప్ర: 7989493073. [H-788708]

VILLA FOR SALE

- New-age design premium villas for sale in Raviryala for just Rs.1.80 crores. Contact: +91 7353585358 Sark Projects. [HA-93885]

Services

BUSINESS SERVICE

BUSINESS OFFER

- మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. దేవి గోల్డ్. ఫోన్: 7569849427 [H-796798]

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797550]
- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ © 93902 22788 [B-1165674]

CHANGE OF NAME

- I, Suvarna Kadam W/o. Nitin Kadam H.No.6-3-709/A/12,Panjagutta ,Somajiguda, Hyd. TS., my father Name in PNB MET Life is Wrongly Mentioned has Pralahad Kadam Now Changed to Dhondiram Thorat. [H-781233]

Wanted

- అర్జెంటుగా. Fre/Exp ఆఫీసర్ అసిస్టెంట్స్, ఆఫీస్ బాయ్స్ & సైన్ బోర్డు వర్కర్స్ శ్రీ బాలాజీ డిజిటల్స్ దిల్‌సుఖ్ నగర్. ఫోన్ : 9966658678, 8309149169. [HA-11256]
- టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, వీడియో ఎడిటింగ్, డ్రైవర్లు, వర్కర్లు, మేస్త్రీలు, హెల్పర్లు, సూ॥వైజర్స్, ఆయాలు. 10-డిగ్రీ, ITI, ఫిట్టర్, BE, B.Tech, MBA, పాస్/ఫెయిల్. జీ: 10-20K+ఫ్రీహాస్టల్@9505261777ఉప్పల్, మణికొండ. [H-189202]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K ఏజెంట్స్ కమీషన్ 6K ఫోన్ : 9640258899 [H-793448]
- డైరెక్ట్ జాబ్ మేళా మహిళలు 90 మంది పురుషులు 60 మంది (20-50సం॥లోపు) వెంటనే కావలెను. జీతం: 16000 నుండి 32 వేలు వరకు, రూం+భోజనం ఫ్రీ (ఏజెంట్‌కి మనిషికి 5000/- కమిషన్) ఫోన్ : 8886733005/ 008. [H-788905]
- శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచం మీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-780918]
- బేగంపేటలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మహిళా Telecallers కావలెను. 15,000/- +కమీషన్. క్వాలిఫికేషన్ : ఇంటర్. సంప్రదించండి: 9652438681 [HA-003]
- వెంటనే కావలెను: రిసెప్షనిస్ట్ (F) జీ: 10,000. టెలికాలర్స్ (F) జీ: 8,000+ కమీషన్, మార్కెటింగ్ మేనేజర్ (M/F) జీ: 12,000/- +కమీషన్. లేడీస్ టైలర్ జీ: 10,000/-, GNR ఇన్‌ఫ్రా డెవలపర్స్ Ph: 8790691319/ 7013637842 [H-781509]
- అనుదీప్ ఫౌండేషన్-మార్కెటింగ్, హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్, MS ఆఫీస్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం. వ: 18-28. DSNR. Ph: 6292303649, 6292303651 [HA-11261]

Urgently Required
Delivery Boys/ Bikers in Hyderabad
Full / Part Time
Salary : Upto 25,000/- to 35,000/-
040-45206109

- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఉచిత వసతి+భోజనం, జీ: 18K ఏజెంట్స్ కమీషన్ 3K ఫోన్ : 9848571888 [H-793449]
- RTC క్రాస్ రోడ్డు గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో హౌస్ కీపింగ్ (ఊడ్చుటకు, తుడుచుటకు) చేయటకు స్త్రీ, పురుషులు, భార్యాభర్తలు కావలెను. మంచి జీతం + ఫ్రీ వసతి + భోజనం. Ph: 9618940159, 9949338350 [H-780711]
- Work from home in Corporate Co., Retd/VRS, Housewifes, Employees, Unemployees M/F,P/F Time . Age: 35+ only. Ph: 7013794440 [HA-93859]

FACULTY TEACHERS

- Wanted Incharge, Telugu, Hindi, English, Maths, Bio/Phy Science, Social, PET for Classes 6-10th & Telugu, English, Maths & Science for U.K.G-5th Class. Nadergul, KongaraKalan. Ph: 8790190846, 9963635285 [HA-11257]
- Wanted Home Tutor Cambridge Class 4 to Teach All Subjects Residence Opp. Gandhi Statue, Bazarghat, Exp. & Patience will be an advantage. Ph: 8019743515 [HA-319]
- Nalanda Educational Institutions, Vengalrao Nagar, Hyd. Requires Experienced Wardens & Tutors. Walk in interview: 23, 24 & 26th June 23, Time: 9am to 4pm. Ph: 040-23813997 / 23813826 [HA-93884]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453